క్లుప్తంగా

కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడిగా రవీందర్‌రెడ్డి



రేగొండ: కాంగ్రెస్ పార్టీ రేగొండ టౌన్ అధ్యక్షుడిగా గడిపల్లి గ్రామానికి చెందిన ఏనుగు రవీందర్‌రెడ్డి నియమితులయ్యారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

మండల కమిటీ ఎన్నిక

చిట్యాల: బీజేపీ మండల కమిటీని ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌గౌడ్ బుధవారం తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా మైదం శ్రీకాంత్, రావుల రాకేశ్, ఉపాధ్యక్షులుగా మాచర్ల రఘు, నల్ల శ్రీనివాస్‌రెడ్డి, సుదగాని శ్రీనివాస్, కార్యదర్శులుగా కుసుంబ సుందర్, చిన్నవేణి సంపత్, అనుప మహేష్, వల్లాల నిరోషా, కోశాధికారి పేరుమాండ్ల అనూష, మండల కార్యవర్గ సభ్యులుగా గాజ నరేష్, బుర్ర తిరుపతి, గుగులోతు వెంకన్న, గజనాల రవీందర్, ఓదేల శ్రీహరి, ర్యాకం రాజేందర్, తదితరులను ఎన్నుకున్నారు.

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

ఏటూరునాగారం: మండలంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్ప ఆలయంలో బుధవారం ఉత్తరా నక్షత్ర పూజ కార్యక్రమాలను అర్చకుడు సతీశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అయ్యప్పస్వామి విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు, పుష్పాభిషేకాలను చేపట్టగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ బోలుసాని గౌరీ శంకర్, ఉపాధ్యక్షుడు అల్లి శ్రీనివాస్, పాలకుర్తి పాపన్న, కూచన నరసింహారావు, అటిక కృష్ణ, గణేశ్, శివకుమార్, గంజి రమేష్, ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5వ గనిలో గని మేనేజర్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న జాకిర్‌హుస్సేన్‌ను ఏరియా అధికారులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. జాకీర్ హుస్సేన్ సేవ చేశారని, ఉత్పత్తి ఉత్పాదకతలను మెరుగుపరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎర్రన్న, పోషమల్లు, మారుతి, సురేఖ పాల్గొన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న నాయకులు

చిట్యాల: మండలంలోని అందుకుతండా గ్రామానికి చెందిన దాసరి రాజేశ్వరీ, భూక్యా విమల ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ బుధవారం పరామర్శించారు. వారి వెంట బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, ప్రధాన కార్యదర్శి రాజేందర్‌గౌడ్, రవీందర్‌రావు, రాజునాయక్, దాసరి తిరుపతి, మోహన్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో సీసీ కెమెరాలు..



టేకుమట్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా



సీసీ కెమెరాల ఏర్పాటు కోసం అవగాహన కల్పిస్తున్న పోలీసులు (ఫైల్)

- అవగాహన కల్పిస్తున్న పోలీసులు
- ఆసక్తి చూపుతున్న గ్రామస్తులు

టేకుమట్ల: నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారుతోంది. పట్టణాలతో పాటు పల్లెల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీసులు అవగాహన కల్పిస్తుండడంతో ప్రజలు సహకరిస్తూ గ్రామాల్లో సైతం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. నేరాల అదుపునకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయని పోలీసులు గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంతో ప్రజలు సీసీ కెమెరాల ఏర్పాటుకు చేయూతనందిస్తున్నారు. గతంలో గ్రామాల్లో దొంగతనాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఎలాంటి ఆధారాలు లేక పోలీసులు, ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యేది. ప్రస్తుతం సీసీ కెమెరాల ఏర్పాటుతో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు, దొంగతనాలకు పాల్పడినా సులభంగా కనుక్కోవడానికి వీలుంటుంది. ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానమని పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో పోలీసుల ఆధ్వర్యంలో గ్రామస్తులు కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. రానున్న రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు పోలీసులు తెలుపుతున్నారు.

సీసీ కెమెరాలతో ఛేదించిన కేసులు..

- టేకుమట్ల మండల కేంద్రంలోని ఓ పంక్చర్ కొట్టులో హోటల్ నిర్వాహకులు గ్యాస్ సిలిండర్‌ను చోరీ చేయగా షాప్ సీసీ పుటేజీ ఆధారంగా వ్యక్తి నుంచి సిలిండర్‌ను తిరిగి స్వాధీనం చేసుకున్నారు.
- గత సంవత్సరం మండల కేంద్రానికి చెందిన ఓ మహిళను ద్విచక్ర వాహనదారుడు ఢీ కొట్టి పారిపోవడంతో, మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో గల సీసీ పుటేజీ ఆధారంగా నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
- రేగొండ మండలంలోని మడ్తపల్లిలో బంగారం చోరీ కేసులో పోలీసులు నిందితులను పట్టుకున్నారు.
- రేగొండ మండలంలోని దమ్మన్నపేటలో మెడికో విద్యార్థి అనుమానాస్పద మృతిని సీసీ పుటేజీ ఆధారంగా కేసును ఛేదించారు.
- ఇటీవల రూపిరెడ్డిపల్లిలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి ట్రాక్టర్‌తో పరారైన వ్యక్తిని పోలీసులు గుర్తించారు.
- చిట్యాలలో నకిలీ మావోయిస్టుల పేరుతో వెలసిన వాల్ పోస్టర్‌లను సీసీ పుటేజీ ఆధారంగా ఛేదించి, నిందితులను పట్టుకున్నారు.
- టేకుమట్ల మండల కేంద్రంలో ఎలక్ట్రీషియన్ వద్దకు మరమ్మతు కోసం తీసుకువచ్చిన వ్యవసాయ భావి మోటార్ చోరీలో సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించారు.
- టేకుమట్ల-రాఘవరెడ్డిపేట ప్రధాన రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా ప్రమాదానికి కారణమైన వ్యక్తిని, వాహనాన్ని గుర్తించారు.
- మొగుళ్లపల్లి మండలంలోని బంగ్లాపల్లికి చెందిన రైతును మొట్లపల్లి పాల వ్యాన్ ఢీకొట్టి వెళ్ళగా సీసీ పుటేజీ ఆధారంగా కేవలం గంటలోనే ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించి కేసును ఛేదించారు.

ధైర్యంగా ఉంటున్నాం..



గతంలో పల్లెల్లో దొంగతనాలు ఎక్కువగా ఉండేవి. ఏదైన దొంగతనం జరిగిందంటే ఎలాంటి ఆధారాలు లేకుండా ఉండేది. ఇప్పుడు సీసీ కెమెరాల ఏర్పాటుతో సీసీ పుటేజీలను పరిశీలిస్తే ఎవరైనా దొరికిపోతారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలు కూడా తగ్గిపోయాయి. బస్టాండ్ ఆవరణంలో మాకు పండ్ల దుకాణం ఉంది. సీసీ కెమెరాలు ఉండడం వల్ల పండ్లను రోడ్డు పైన్నే ఉంచుతున్నాం. సీసీ కెమెరాల వల్ల ధైర్యంగా ఉంటున్నాం.

- తిప్పరవేని బాలు, పండ్ల వ్యాపారి, టేకుమట్ల

అవగాహన కల్పిస్తున్నాం..



మండలంలో గతంలో కొన్ని గ్రామాల్లో పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించి, పలు గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. ప్రస్తుతం మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. సీసీ కెమెరాల వినియోగంపై ఇప్పటికే చాలా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశాం. తప్పకుండా త్వరలోనే మండలం మొత్తం సీసీ కెమెరాల నిఘాలో ఉండబోతుంది.

- దాసరి సుధాకర్, ఎస్సై, టేకుమట్ల

కాచి చల్లార్చిన నీటినే తాగాలి

- పేరూరు వైద్యాధికారి రాహిల్



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రాహిల్

వాజేడు: కాచి చల్లార్చిన నీటిని తాగాలని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాహిల్ తెలిపారు. మండల పరిధిలోని కృష్ణాపురం, టేకులగూడెం గ్రామాల్లో బుధవారం వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో 65 మంది రోగులను పరీక్షించి మందులను అందజేశారు. గర్భిణులను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రాంరంభం అవుతున్న క్రమంలో వేడి వేడి ఆహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాల చుట్టూ శుభ్రం చేసుకోవడంతో పాటు నీరు నిలిస్తే వెంటనే బయట పంపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో హెచ్ఈఓ వేణుగోపాల కృష్ణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న రాజేందర్

కాటారం: భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె రాజేందర్ తెలిపారు. భూ సమస్యల దరఖాస్తు ఫారాన్ని ధన్వాడ గ్రామంలో రైతులకు అందజేసి అవగాహన కల్పించారు. ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ మాజీ సర్పంచ్ జంగిలి నరేశ్, శ్రీకాంత్, క్రిష్ణ, మధుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



యువతకు వాలీబాల్ కిట్లు అందజేస్తున్న ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

- ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

ఎస్ఎస్‌తాడ్వాయి: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నాంపెల్లి, బంజార ఎల్లాపూర్, ఇమ్మడిగూడెం, గంగారం ఎస్టీ కాలనీ, అన్నారం, భూపతిపూర్, కామారం(పీటీ) గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ప్రజలకు సైబర్ నేరాలు, యాంటి డ్రగ్స్, రోడ్డు ప్రమాదాల నివారణ, సీసీ కెమెరాల ఏర్పాట్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. మత్తు పదార్థాలు, గంజాయిపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గంజాయి అమ్మిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నాంపెల్లి, గంగారంలోని యువతకు వాలీబాల్ కిట్లు అందజేశారు. గ్రామీణ ప్రాంతంలోని యువత అన్ని రంగాల్లో ముందుండాలన్నారు.

సమస్యలు విస్మరించిన ప్రభుత్వాలు

- సీపీఎం జిల్లా కార్యదర్శి కమిటీ సభ్యుడు వెంకట్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్ రెడ్డి

గోవిందరావుపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలను విస్మరించాయని సీపీఎం జిల్లా కార్యదర్శి కమిటీ సభ్యుడు వెంకట్ రెడ్డి అన్నారు. మండలంలో బుధవారం నిర్వహించిన రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని ఎరువులు, పురుగు మందుల ధరలు పెరిగాయన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో ఈ సంవత్సరం రైతులు తీవ్రంగా నష్ట పోయారని పేర్కొన్నారు. లక్నవరం చెరువుకు గోదావరి నది జలాలు అందించాలని కాల్వలకు లైనింగ్‌లు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. సాగులో ఉన్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని అన్నారు. రైతు భరోసా ప్రతీ రైతుకు అందించాలని, రుణ మాఫీ సక్రమంగా అమలు చేయాలని కోరారు. ఈ నెల 12న గోవిందరావుపేటలో తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పోతినేని సుదర్శన్ హాజరవుతురన్నారు. రైతులు అందరు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు నాయకలు గుండు రామస్వామి, కోటేశ్వరరావు, నాగరాజు, ఆదిరెడ్డి, సదానందం, సూర్యనారయణ, శ్రీను, సాంబయ్య, నగేష్, క్రిష్టారావు, ఐలయ్య, పురుషోత్తం రెడ్డి, బిక్షం తదితరలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మున్సిపల్ పరిధి 17వవార్డు సుభాస్‌కాలనీకి చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వార్డు ఇన్‌చార్జ్ పృథ్వీ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం రాత్రి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

ఆలయ నిర్మాణానికి అంకురార్పణ

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్‌లో నల్లపోచమ్మ ఆలయ నిర్మాణానికి బుధవారం గ్రామ పెద్దల సమక్షంలో పూజారి రౌతు కిశోర్ పూజలు నిర్వహించి అంకురార్పణ చేశారు. గ్రామస్తులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెరుమాండ్ల రాజేశ్వర్‌రెడ్డి, గట్టు మహేందర్ మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన బైరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవేందర్ రెడ్డి, సురేందర్‌రెడ్డి దాతలుగా ముందుకు వచ్చారని వారికి గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. పెరుమాండ్ల నవీన్, ఎర్రం సతీష్, బిరుదు రాములు, మక్కెరరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు



మాట్లాడుతున్న నాయకులు

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని నార్లపూర్ గ్రామంలో ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వర్‌రావు, జిల్లా కార్యదర్శి తండాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని నార్లాపూర్‌లో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మొక్క శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్‌ఎస్, బీజేపీల నాయకులు కాంగ్రెస్ పార్టీపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని అన్నారు. కొంత మంది మహిళలను కూడకట్టి పని కట్టుకుని ఆరోపణలు చేస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నార్లాపూర్ గ్రామంలో ఎన్ని డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారో ప్రజలు గమనించాలన్నారు. అధికారులు అర్హులకే ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడంతో జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీల నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. విడతల వారీగా అర్హులైన పేదలకు ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అవినీతికి పాల్పడితే పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు.

గుడుంబా స్వాధీనం

వాజేడు: మండలంలోని చింతురులో గుడుంబాను బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. చింతూరులో గుడుంబా ఉన్నట్లు సమాచారంతో ఏఎస్ఐ లతీఫ్ పాషా, హెడ్ కానిస్టేబుల్ చంద్ర ప్రకాశ్ సోదాలు చేసినట్లు తెలిపారు. ఈ సోదాల్లో కాగితాల వరలక్ష్మి ఇంట్లో రూ.4800 విలువ చేసే 12 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

గోవులను రక్షించుకోవడం అందరి బాధ్యత

- బీజేపీ మండల అధ్యక్షుడు వినుకొల్లు చక్రవర్తి



మాట్లాడుతున్న చక్రవర్తి

ఏటూరునాగారం: గోవులను రక్షించుకోవడం అందరి బాధ్యత అని బీజేపీ మండల అధ్యక్షుడు చక్రవర్తి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోవులను, ఒంటెలను ఈ వచ్చే బక్రీద్ పండుగకు ఎలాంటి మాంసాన్ని విక్రయించొద్దన్నారు. హిందువులు దేవతలుగా పూజించే గోవులను వధించి హిందూ ధర్మానికి భంగం కలిగించే విధంగా చేయడం మంచిది కాదన్నారు. కొంతమంది వ్యాపారులు ఆవులను, ఒంటెల మాంసాన్ని విక్రయించడం జరుగుతుందని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరామన్నారు. గ్రామాల్లో ఎక్కడ కూడా గోవధ జరిగితే బీజేపీ నాయకులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలు గోవధను వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కర్నె సంపత్, గడ్డం సత్యం, పెయ్యల రాకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కర్నే సంపత్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యం మండల బీజేవైఎం అధ్యక్షుడు వెయ్యల రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

'భూ భారతి'తో ప్రజలకు మేలు



మొగుళ్లపల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర



రాంపూర్‌లో దరఖాస్తు స్వీకరిస్తున్న తహసీల్దార్



రేగొండలో..

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల/మొగుళ్లపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులు ప్రజలకు ఎంతో మేలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. చిట్యాల మండలం చల్లగరిగ, మొగుళ్లపల్లి మండలం రంగాపూరంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వంలో భూమికి పట్టాలు కాకాపోవడంతో రైతులు అనేక అవస్థలు పడ్డారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఒక్క రూపాయి లంచం లేకుండా పారదర్శంకంగా పట్టాలు ఇచ్చే కార్యక్రమమే భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్నారు. సాగు చేసుకునే ప్రతి రైతుకు హక్కులు కల్పించి పట్టాలిస్తామన్నారు. చిట్యాల, మొగుళ్లపల్లి తహసీల్దార్లు షేక్ ఇమామ్ బాబా, సునీత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవిసత్యం, రెవెన్యూ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ మోబినొద్దీన్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

రేగొండ(కొత్తపల్లిగోరి): భూ సమస్యల పరిష్కారం కోసం మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ అబ్దుల్ రజాక్ అన్నారు. బుధవారం కొత్తపల్లిగోరి మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 276 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది నేత వెంకటేష్, పకిడే రాజయ్య, మధు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

భూపాలపల్లి రూరల్: భూ సమస్యలు ఉన్న వారు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని రాంపూర్, గుడాడ్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన సదస్సులో తహసీల్దార్ దరఖాస్తులను స్వీకరించారు. ఆర్ఐ ఆజారొద్దీన్, టైపిస్టు రాజు, జూనియర్ అసిస్టెంట్ మొగిలి, సర్వేయర్ శివ పాల్గొన్నారు.

రహదారులపై పశువులు

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



మల్లూరులో రోడ్డుపై ఉన్న పశువులు

మంగపేట: మండలంలోని ఏటూరునాగారం-బూర్గంపాడు ప్రధాన రోడ్డుపై రాత్రి 07 గంటల నుంచి ఉదయం 06 గంటల వరకు పదుల సంఖ్యలో పశువులు రోడ్డుపై అడ్డంగా ఉంటుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కమలాపురం, బోరునర్సాపురం, మల్లూరు, రమణక్కపేట, రాజుపేట తదితర గ్రామాల్లోని ప్రధాన రోడ్డుపై 15 నుంచి 20 పైగా ఎద్దులు, గేదెలు రోడ్డుకు అడ్డంగా పడుకుని ఉంటున్నాయి. వీధిలైట్లు లేని ప్రదేశాల్లో నల్లటి తారురోడ్డుపై ఉండే గేదెలు వాహనాల లైట్ల వెలుతురులో కనిపించక పోవడంతో రోజుకు ఏదో ఒకచోట వాహనాలు ఢీకొనడంతో పశువులు మృతి చెందుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు గేదెలను ఢీకొని తీవ్రంగా గాయపడిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఉదయాన్నే పశువులను మేతకోసం వదిలే యజమానుల్లో కొందరు యజమానులు సాయంత్రం పశువులను ఇంటికి తోలుకువచ్చి కట్టేయడంలో అంతగా శ్రద్ధ చూపక పోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొంది. పశువులను కట్టేయడంలో నిర్లక్ష్యంగా వదిలేసే యజమానులు రోడ్డుపై ప్రమాదవశాత్తు ఏదైనా వాహనం ఢీకొడితే వారి నుంచి వేలాది రూపాయల నష్టపరిహారాన్ని ముక్కుపిండి వసూలు చేస్తున్నారని ఒప్పుకోకుంటే దాడిచేసి కొడుతున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పశువులను నిర్లక్ష్యంగా రోడ్లపై వదిలేసే యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చి పశువులను రోడ్లపైకి రాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న నాయకులు

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని బీరెల్లి గ్రామానికి చెందిన ఎదుర్ల పాపమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. మాజీ సర్పంచులు ఇర్సవడ్ల నారాయణ, బెజ్జూరి శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ కాయితీ లింగాచారి, నాయకులు వంగరి సదయ్య, వెంకటేశ్వర్లు, వంగరి రమేశ్, కాళేశ్వరం వీరచారి, ఇర్సవడ్ల నాగమల్లమ్య, సాంబశివరావు, గోసంగి స్వామి పాల్గొన్నారు.